# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**


సర్క్యులర్ నెం. 23

**తేది.11-10-2019**

## బతుకమ్మ దసరా మరియు దీపావళి పండుగల శుభాకాంక్షలతో...

కామ్రేడ్,

8 వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్ ముగిసింది. ఈ వెరిఫికేషన్‌లో అందరు కష్టపడి పని చేశారు. పేరు పేరున అందరికి కృతజ్ఞతలు. రాష్ట్రంలో (10) జిల్లాలున్నవి. నాలుగు జిల్లాలలో మనం గెలిచాము. (ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ మరియు హైదరాబాద్). మొత్తం ఓటర్లు 6245 పోలైన ఓట్లు 5553 వాలీడ్ ఓట్లు 5499. దానిలో ఎన్.ఎఫ్.టి.ఇ.కి 1847 (29.5%) ఓట్లు రాగా ఇ.యు.కు 2248 (35.9%) ఓట్లు వచ్చినవి. బి.టి.ఇ.యుకు 720 (11.5%( ఓట్లు రాగా ఎఫ్.ఎన్.టి.ఒ. కు 640 ఓట్లు (10.20%) ఓట్లు వచ్చినవి.

2. ఇక భారత దేశంలో 35 సర్కిల్స్ ఉన్నాయి. మొత్తం ఓటర్లు 1,10,782 వాటిలో 102948 ఓట్లు పోలైనవి. ఎన్.ఎఫ్.టి.ఇ.కి 39132, (35.32%) ఓట్లు రాగా ఇ.యు.కు 48127 (43.44% ) ఓట్లు వచ్చినవి. ఎఫ్.ఎన్.టి.ఒ.కు 4275, (3.86%) ఓట్లు రాగాబి.టి.ఇ.యు.కు 4829 మనము 14 సర్కిళ్ళలో గెలిచాము. (అండమాన్ నికోబార్, బిహార్, చత్తీస్ ఘడ్, చెన్నై, గుజరాత్, హర్యానా, జమ్ముకశ్మీర్, జార్ఖండ్, తమిళనాడు టెలికం ఫ్యాక్టరీ (ముంబాయి), టెలికం ఫ్యాక్టరీ (జబల్‌పూర్), ఎన్.టి.ఆర్.(న్యూ ఢిల్లీ), యు.పి(ఈస్ట్), యు.పి.(వెస్ట్). మనకు కౌన్సిల్‌లో 6 సీట్లు (ఒకటి పెరిగింది) ఇ.యు.కు 8 సీట్లు ఉంటావి. అంటే 18 యూనియన్‌లలో రెండు యూనియన్ (ఎన్.ఎఫ్.టి.ఇ-బి.ఎస్.ఎన్.ఎల్, ఇ.యు)లకు 24-09-2019 నుండి 23-09-2022 వరకు గుర్తింపు యుంటుంది.

3. ఈ తతంగము తర్వాత మనకిది పరీక్షా సమయం. ముందు బి.ఎస్.ఎన్.ఎల్.ను కాపాడుకోవాలి. బి.ఎస్.ఎన్.ఎల్. యుంటేనే మన సమస్యలు పరిష్కారం అవుతవి అని గుర్తించాలి. జీతాలు నిర్ణీత సమయంలో ఇప్పించుకొనుట, రికవరి అయిన బ్యాంక్ లోన్స్, సొసైటీ డబ్బులు, ఎల్.ఐ.సి.ల ప్రిమియములు వారి వారి హెడ్స్‌కు పంపించుట కొరకు సత్వర చర్యలు చేపట్టాలి. అదే విధంగా వి.ఆర్.ఎస్/సి.ఆర్.ఎస్. మరియు రిటైర్‌మెంట్ వయస్సు తగ్గించుటపై స్పష్టత రావాలి. లేనిచో గందర గోళ పరిస్థితి ఏర్పడుతుంది, అందుకే మనకిది పరీక్షా సమయం.

4. ఈ ఎన్నికలలో కా॥ ఎన్. వెంకటేశ్వర్లు, ఎ.సి.ఎస్. గారు చేసిన సహాయానికి ప్రత్యేక ధన్యవాదములు. వారు ఎన్నికలకు కావలసిన సామాగ్రి సమకూర్చుటలో మరియు వాటిని అన్ని జిల్లాలకు పంపించిన విధానము మరువలేను. అదే విధంగా వెబ్‌సైట్‌ను నిస్వార్థముగా సమర్థవంతంగా నడిపించుటలో చూపిస్తున్న ఓర్పునకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏదైనా సందర్భములో వారి మనస్సును నొప్పించినచో క్షమించాలి. అనే విధంగా కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి, కా॥ [illegible] లక్ష్మయ్య, ట్రెజరర్,హైదరాబాద్, కా॥ మల్లేశ్ ఎ.టి.టి. మరియు జిల్లా కార్యకర్తలు సహకరించిన దానికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

5. రివైవల్ ప్లాన్ గూర్చి చాలా వింటున్నాము. కానీ ఆచరణలో మాత్రం శూన్యం. తేది. ~~23~~ 26-09-2019 న శ్రీ పి.కె.మిశ్రా క్యాబిన్ సెక్రటరీ, పి.ఎం.ఓ. ఆఫీస్ గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. అందులో రివైవల్ ప్లాన్‌పై ఒక స్పష్టత వస్తుందని అనుకున్నాము. కానీ ఆ సమావేశము ఏ నిర్ణయము తీసుకోలేదు. ఐ.ఐ.ఎం. అహ్మదాబాద్ సలహా మేరకు బి.ఎస్.ఎన్.ఎల్.కు 4జి స్పెక్ట్రమ్ ఇవ్వాలి. దానిపై సొలిసిటర్ జనరల్ గారు కూడా సలహా ఇచ్చారు. ఇవేమి కాకుండా మనమంత్రి గారైన శ్రీ రవిశంకర్ ప్రసాద్ గారు పార్లమెంటులో మాట్లాడుతూ బి.ఎస్.ఎన్.ఎల్. పునరుద్ధరణకు చర్యలు చేపడ్తామని పలుమార్లు చెప్పారు. మరి ఏది? ఇప్పుడున్న సమాచారము ప్రకారము మన ఫైనాన్స్ మినిస్టర్ గారైన శ్రీమతి

నిర్మలా సీతారామన్ గారు బి.ఎస్.ఎన్.ఎల్. కు ఆర్థిక సహాయము చేయుటలో నిస్సహాయత వ్యక్తం చేశారని తెలిసింది. తేది. 26-09-2019 నాటి సమావేశములో సి.ఎం.డి. గారు, డాట్ సెక్రటరీ గారు కూడా యున్నారు. వీరు బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితిని వివరించుటములో మరియు పై అధికారులను ఒప్పించుటలో విఫలమైనారని భావించాల్సి యుంటుంది.

ఇదే ఫైనాన్స్ మినిష్టరు గారు ప్రైవేటు కంపెనీలకు లక్షల కోట్లు అప్పులు ఇవ్వలేదా? లక్షల కోట్లు ఆస్తులున్న మరియు వారు పుట్టించిన కంపెనీని కాపాడుట వారి బాధ్యత కాదా? రివైవల్ ప్లాన్‌పై స్పష్టత ఏది లేదు. కానీ మీడియాలో మాత్రం చాలా ప్రచారమున్నది. అందుకే కార్మికులు నిరుత్సాహములో యున్నారు వాస్తవం. తేది. 26-09-2019 నాటి సమావేశములో 4గురు లేదా 5గురు సెక్రటరీలతో ఒక కమిటీని వేసి వారంలోగా రివైవల్ ప్లాన్‌పై వారి సిఫార్సులు ఇవ్వాలని చెప్పినట్టుగా తెలిసింది. కావున మనము వేచి చూడాల్సియున్నది.

కామ్రేడ్, అందుకే ఎన్.ఎఫ్.టి.ఇ. బాధ్యతగా అన్ని యూనియన్‌లు/అసోసియేషన్‌లతో కలిసి కార్యచరణ రూపొందించాలనే ఆలోచనలో యున్నది.

6. మన ఆల్ ఇండియా కార్యవర్గ సమావేశములు తేది. 10-11-2019 మరియు 11-11-2019 న జబల్‌పూర్ పట్టణములో జరుగును. వాటికి సర్కిల్ కార్యదర్శులు, ఆల్ ఇండియా కార్యవర్గ సభ్యులు మరియు ప్రత్యేక ఆహ్వానితులకు మాత్రమే వసతులు కల్పించబడును.

7. కా॥ శ్రీమతి లక్ష్మి వైద్యనాథ్ సీనియర్ అకౌంటెంట్, సర్కిల్ ఆఫీసు, కా॥ ఒ.పి. దేవీ కిషన్, టి.టి. కరీంనగర్ గార్లు రూ. 2000/-ల చొప్పున సర్కిల్ యూనియన్‌కు విరాళం ఇచ్చారు.వారికి ధన్యవాదములు.

8. 5-3% ఐ.డి.ఎ. తేది. 01-10-2019 నుండి పెరిగింది. మొత్తం 146.7+5.3 = 152% తేది. 01-10-2019 నుండి వస్తుంది.

9. మన రాష్ట్రంలో ప్రత్యేకించి వరంగల్ /కరీంనగర్ జిల్లాలో ఈ ట్రాన్స్‌ఫర్ల లొల్లి రోజు రోజుకు ఎక్కువ అవుతుంది. మరి వరంగల్ పి.జి.ఎం. గారు కావాలని చేస్తు, ఎకపక్షంగా నిర్ణయాలు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో కంపెనీకి ఇది మంచిది కాదు. కంపెనీ మనుగడ ఇబ్బందులలో ఉన్నప్పుడు వారు తీసుకుంటున్న నిర్ణయాలు వారికి సంతోషము కల్గిస్తుండవచ్చు. కానీ కార్మికులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. మరియు కరీంనగర్ జిల్లా మేనేజర్ గారు ఆర్డర్లు ఇస్తూ, వాటిని అమలు చేయుట లేదు. అది వారి విజ్ఞతకే వదలి వేస్తున్నాము. ఇక సంగారెడ్డి పి.జి.ఎం. గారు ట్రాన్స్‌ఫర్ల కొరకు అప్లికేషన్లు పెట్టుకుంటే వాటిని ఫార్వడ్ చేయుట తన బాధ్యత కాదంటారు. మరి ఇదే పద్ధతి అందరికి వర్తిస్తుందని వారు గ్రహించాలి. ట్రాన్స్‌ఫర్‌లు చేయుటం సరదా అనుకుంటే పొరపాటు. 247 ఎక్స్ఛేంజీలు మూతపడ్డాయి. పని బారాన్ని బట్టి అవసరమున్న చోటకే ట్రాన్స్‌ఫర్లు ఇవ్వాలి. కానీ ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తే ఎవరికి మంచిది? దీని వల్ల కార్మికుల మనోస్థైర్యం దెబ్బతింటుంది. పని చేయుట కష్టముగా మారుతుందని గ్రహించాలి. అనవసర ట్రాన్స్‌ఫర్‌లు చేయవద్దని, సర్కిల్‌లో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయాలని చెప్పితే పి.జి.ఎం. వరంగల్ గారు వినరు. పై అధికారుల దృష్టికి తెచ్చాము వారు చెప్పిన వారికి గిట్టదు. కావున ఈ పరిస్థితులను చర్చించి మనము ఒక కార్యాచరణ చేపడుతాము. కంపెనీ ఎలా బతికించుకోవాలని మనము ఆలోచిస్తుంటే, వారు మాత్రము ఎందరికి ట్రాన్స్‌ఫర్‌లు ఏక పక్షంగా ఇవ్వాలి అనే ఆలోచన సరికాదని తెలియజేస్తున్నాను.

చివరిగా ఎనిమిదవ వెరిఫికేషన్‌లో సహకరించిన మిత్రులందరికీ విప్లవాభివందనములు తెలియజేస్తున్నాను.

ఎ.రాజ
(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**